# TIT-BITS OF ANIMAL LIFE.

A QUARTERLY ADVOCATE OF HUMANITY FOR SCHOOLS AND FAMILIES.

# జంతు వర్తమాన సారము.

పాఠశాలలోను ఇండ్లలో నుపయుక్తమగు మూఁడు నెలల కొకమాఱు ప్రచురింపఁబడు

జీవకారుణ్య విషయముల పత్రిక.

సంపుటము XXII.] OCTOBER 1924-సం॥ అక్టోబరు నెల. [సంచిక 4.


## I

## Thomas Hardy on Compassion

An Ode in Celebration of the Centenary of the Royal Society for the Prevention of Cruelty to Animals.

**Backward amid the dusky years**
**A lonesome lamp is seen arise,**
**Lit by a few fain pioneers**
**Before incredulous eyes.**
**We read the legend that it lights:**
**'Why must throughout this land of histori-ed rights**
**Mild creatures, despot-doomed, bewildered plead,**
**Their often hunger, thirst, pangs, prisonment,**
**In deep dumb gaze more eloquent**
**Than tongue of highest heed?'**

**What was faint-written, read in a breath**
**In that year—ten-times-ten away—**
**A larger clearer conscience saith**
**More sturdily to-day:**
**But still those innocents are thralls**
**To throbless hearts, near, far, that hear no calls**
**Of honour towards their too-dependent frail;**
**And from Columbia Cape to Ind we see**
**How helplessness breeds tyranny**
**In power beyond assail.**

**Cries still are heard in secret nooks,**
**Till hushed with gag or slit or thud;**
**And hideous dens whereon none looks**
**Are sprayed with spurting blood**
**But here, in battlings, patient, slow,**
**Much has been won—more, may be than we know—**
**And on we labour hopeful. 'Ailinon,'**
**Outcalls one great of old; 'May good have rule!!'**
**And 'Blessed are the Merciful!!'**
**Calls yet a greater one.**

*January 22, 1924.—Thomas Hardy.*

## II

## Prevention of Cruelty

### SOME NEW SUGGESTIONS

AT the instance of the S.P.C.A., Madras, a number of Headmasters of High Schools in the City and others interested in S.P.C.A. work assembled in the Wesley College Hall at 3.30 p.m. on Saturday, August 30, 1924, when Mr. P. A. Subramania Iyer, B.A., L.T., Headmaster of the Hindu High School, Triplicane, was voted to the chair. The Chairman explained in a few words the object of the meeting and stated that it was mainly to enlist the active interest of the heads of schools and their pupils in the cause of the S.P.C.A. and invited suggestions from the gentlemen present as to how best to achieve this object. An informal discussion followed and a number of useful suggestions were made. The following were among the more important of them:—

(1) The 'Animal Week' should be observed every year in every school not only in the City but also in the mofussil and the first week of November may be observed as such this year. During this week the school authorities should be requested to devote about an hour every day to the inculcation of lessons on Prevention of Cruelty to Animals. This may be done either by assembling all the boys in the school hall and speaking to them or by getting each teacher to address his class in his own room. Suitable notes of lessons for this purpose should be prepared by a Committee and printed copies of them should be sent to each school at least a fortnight in advance of the 'Animal Week.' Wherever possible, public meetings thrown

open to the general public should also be organized during this week and influential gentlemen in the locality should be asked to address them.

(2) The idea underlying the Band of Mercy League should be broadcasted and pupils should be asked to take the pledge preferably during the 'Animal Week.' Headmasters of schools may be requested to depute one of the teachers in the staff to act as Secretary to the League in the school, so that the interest of the boys may be kept up and sustained every year. As a memento of the 'Animal Week' and of the pledge taken, each pupil should be given a well-designed card containing the pledge elegantly printed. Also as a mark of sacrifice on the part of the pupils, they may be asked to pay one pie each during the 'Week.' Boys should, as in the case of Boy Scouts, be encouraged to do some good turn every day and note it in their diaries. The more promising among them should be encouraged to take part in the Annual Prize Essay Competition conducted by the S.P.C.A.

(3) In large centres like Trichinopoly, Madura, Rajahmundry, Vizagapatam or Cocanada, heads of educational institutions may be requested to form themselves into committees as suggested above and carry on work on the lines indicated.

After these suggestions had been adopted a committee was appointed to frame suitable notes of lessons for use by teachers during the 'Animal Week.' This Committee met on September 20, and it was hoped that by October 10, copies of the notes would have been despatched to all schools in the Presidency.

It is earnestly requested that all heads of educational institutions in the Presidency will co-operate in the matter and make the 'Animal Week' a success.

## III
## Two Little Orphan Grizzly Cubs

THE life-story of every bear is a story of adventure, says Enos A. Mills in his book entitled 'The Grizzly', which all boys would do well to read. He tells a pitiful tale of two young cubs whose mother, thinking herself and family cornered in a thicket, charged a hunter and was killed by him. Mr. Mills and the hunter had searched for the cubs and finally caught sight of them peeping from a fine hiding place not thirty feet away. Then the following took place:

After hesitating for a moment they came out and stood looking intently toward us and their dead mother.

As we did not move, they took a few steps toward us. After a stare, they stopped, rose up and looked round, and then hastily retreated to the rocks. Evidently their mother had trained them to stay wherever she left them until she returned. But they had waited long. For a while they stood and whimpered very much like hungry, forsaken children. They could scent their mother, and see her, too, and they were hungry and lonesome. Again they started slowly toward the men, walking closely side by side. When very near, they paused, rose on their hind legs and looked in wonder and longing at their lifeless mother. Then they went to her. One little cub sniffed in a bewildered, puzzled way over her cold still body. He gently stroked her fur with his paw and then sat down and began to whimper and cry.

The other cub stood looking with awe into his mother's motionless face, but at last he shook off his fright and smelled her bloody head; then, all forlorn, he turned to look into the face of the hunter who had been watching the little cub all this while with tears on his cheeks. After a moment he took a step toward him, rose up and, putting his forepaws upon the man's knee, looked confidingly into his face. The men carried the little orphans to camp and the hunter raised them. Their mother was the last animal that he ever shot.

## IV
## The Child and His Pets

### SYMPATHY AND UNDERSTANDING

There is scarcely a child who has not at some time or other expressed an ardent desire to become the owner of a dog, cat, bird or other living creature. And, should circumstances forbid the possession of more pleasing or responsive pets, the small boy will often seek satisfaction in an attempt to domesticate a frog, mouse, or beetle.

Ownership is a source of pride, of course, but the ruling feeling of the child towards his pet should be, and generally is, one of

112960.
KZm 211
N24-2-24



friendship and protective tenderness, and the parent who, by giving him some animal to tend and study, helps him to a sympathetic understanding of the rights of dumb creatures is making the most of an opportunity for moral training.

### DUTIES OF OWNERSHIP

Even a young child should be taught that ownership has its duties, and that the care of his furred or feathered dependents must come before the serving of his own pleasure.

If he is not old enough to feed and water his pets and clean their dwelling-places unaided, he should do it with the help and supervision of a grown-up, but never should he be allowed to thrust his responsibility upon other people, nor become intermittent in his attentions.

If the child tires of his pets it is probably because school interests, or some absorbing hobby, are occupying the greater part of his thoughts. But it is, nevertheless, far better in this case that he should part with his dependents, for without his affectionate regard for their welfare there is no moral gain in ownership.

### SAFEGUARDING HELPLESSNESS

Children who are little more than babies will often manifest a great interest in animals, but in fairness to the latter they should never be allowed to handle or exercise control over them. It is cruel to put puppies, kittens, and chickens into hot little hands, that will clutch them lovingly, indeed, but with suffocating pressure, while the sight of a small dog held in a leash by a young and thoughtless child is one to excite compassion for the unfortunate animal.

From the point of view of hygiene, too, it is best to keep children from close contact with their pets, for, no matter how carefully the latter are tended, their coats are usually dusty, and their tongues by no means free from germs. The kissing of furry friends is dangerous to the child, and much fondling harmful to both parties.

## V
## A King's Justice to a Horse

All the world has heard of Saint Louis, the good king of France, who, in olden times, administered justice under a big oak tree near his palace, says a contributor to *R. S. P. C. A. Journal*, Australia.

Charles, the king of the little Italian province of Calabria, also judged his people himself, but, instead of holding his judgment out of doors, he received his subjects in the hall of his castle.

Now, the king happened to hear that his men did not always show into his presence those whom he wished to be introduced. If poor, shabby people called they were often refused admission, and no one heard their plea.

Determined to prevent such practices, Charles ordered a bell to be hung in such a way that petitioners might pull it themselves and be sure of direct access to the king's presence. So it was done.

One day an old horse, abandoned by his master, happened to pass near the castle and to browse among the green herbs growing between the stones in the wall. By chance the horse pulled the bell-rope hanging there, and the sound echoed through the castle.

'Open the door,' ordered the king, 'and bring in the supplicant.' Soon after the guard returned laughing. 'It is but a horse, Your Highness, Su Capece's horse,' he said. 'Let this knight come in,' replied the king.

Capece was introduced, and Charles inquired why his horse was wandering about. 'Oh, my Lord,' answered the knight, 'he was a splendid creature in his time. He followed me through twenty campaigns; but now he is no longer fit for work, and I find it useless to feed the poor beast to no purpose.'

'Yet did not my father reward you for your services?' asked Charles. 'So, indeed, he did,' said Capece. 'And yet you will not keep this brave horse to which you may owe your success!' said the king. 'Go home, and give the horse a comfortable box in your stables; I intend it to be well treated, or my displeasure awaits you.'

King Charles slept heavily that night, grateful and glad to have had the opportunity of rendering justice even to a horse.—Selected.

## VI
## Strange Comrades

(BY FLORENCE HADLEY)

This incident occurred during an unusually dry season several years ago when even large brooks were absolutely dry.

## Tit-bits of Animal Life.

One hot Sunday afternoon in August, I was reading to the children when we were startled by barking and scratching at the kitchen door, which opens into a wood house. We knew it was not our dog, as he opens the door himself and goes in and out when he chooses.

I went to the door, and, standing somewhat to the side, opened it, I'll admit, rather cautiously. In walked a harmless looking brown, dog, about the size of a hound, and directly after him stalked a full-grown deer with spreading antlers!

I closed the door softly, told the children, who were greatly excited, to keep very quiet, and then proceeded to find out what my strange guests wanted. The dog walked about sniffing the air and at last located a pail of water that was in the sink. He put his forepaws on the edge and gave a most distressing howl. With all haste I filled a pan and placed it on the floor, and dog and deer drank together while I stood by, adding more water as necessary.

Both dog and deer were very friendly and allowed us to pet them, but they soon became uneasy, and when the dog went to the door and barked to be let out, the deer followed. We watched them out of sight —strange comrades indeed! The deer kept strictly to heel, and when the dog went under a fence, the deer went over in the same place.

Upon making inquiries we learned that they were both the property of a man in an adjoining town. He had found the deer when very small, and had secured permission to keep him. The animal was not given his freedom when hunters were supposed to be about, but it was a hunter's shot that eventually ended the beautiful creature's life while he and his 'pal' were enjoying one of their Sunday runs.—*In Our Dumb Animals.*

## I

### ఎస్. పి. సి. ఏ. వారి బహిరంగసమావేశపు తీర్మానములు

గడచిన అక్టోబరు నెల 30-వ తేది శని వారము సాయంకాలము 3½ గంటలకు వెస్లి కాలేజియందు ఎస్. పి. సి. ఏ. వారి యాజమాన్యముక్రింద ఒక బహిరంగ సమావేశము జరిగెను. అచ్చట హైస్కూళ్ల హెడ్‌మాస్టర్లు అనేకులును ఈ సంఘమున అభిమానముగల పెద్దమనుష్యులు పలువురును వచ్చియుండిరి. ఆ సమావేశమున మ-రా-రా-శ్రీ, పి. ఏ. సుబ్రహ్మణ్యయ్యరుగారు, బి.ఏ., ఎల్.టి. హెడ్‌మాస్టరు హిందూ హైస్కూలు,తిరువల్లికేణి. అగ్రాసనాధిపత్యమును వహించిరి.

అగ్రాసనాధిపతిగారు పై సంఘమువారు చేయుచున్న కార్యమును శ్లాఘించి "అందఱు హెడ్‌మాస్టరులున్ను, విద్యార్థులున్ను జంతుహింసా నివారక కార్యములయందు మిక్కిలి శ్రద్ధవహించి పాటుపడవలయును. పాఠశాలలలో చదువు విద్యార్థులకు జీవకారుణ్యమును అభివృద్ధిపఱచుటకు తగునట్టి ఏర్పాటులు చేయుటకే ఈ సమావేశము కూడియున్న"దని చెప్పిరి.

అంత అచ్చటికి వచ్చియున్న వారందఱును ఆలోచించి ఏకగ్రీవముగా ఈ క్రిందిలాగున తీర్మానించుకొనిరి:

1. (Animal Week.) జీవకారుణ్యమును గుఱించి బోధించుటకు ఏర్పఱచుకొన్న వారమునందు పాఠశాలలలోని బాలురకు ఈ విషయమును ఆయా తరగతులకు తగునట్లు ఉపాధ్యాయులు ఉపన్యసించవలయును. ఈ యుపన్యాసములు మదరాసునందు మాత్రమేకాక ఇతర ప్రదేశములందు కూడా జరుపవలయును.

ఈ [illegible] ముఖ్య [illegible] వారమునకు [illegible] ప్ర[illegible] [illegible] బా[illegible] వహించ [illegible] గుఱించి [illegible] ర



వలయును. పాఠశాలలలోని విద్యార్థులకు అహింసా బోధకములగు కథలు మొదలగు వానిని తెలుపవలెను. దానికి కావలసిన పాఠక్రమములను తయారుచేయించి వానినెల్ల అచ్చొత్తించి అచ్చటచ్చటకు పంపుటకుగా ఒక కమిటీని ఏర్పఱచవలెను. వారు పైవానిని జీవకారుణ్యమును బోధించు వారమునకు పదునాలుగురోజులు ముందుగానే ప్రతి పాఠశాలకును పంపవలయును.

పల్లెను ప్రతి గ్రామములయందును, రచ్చతిన్నెలు, చావళ్లు మొదలగు బహిరంగస్థలములయందు గొప్పవారిచే జీవహింసకూడదనుటను గుఱించియు, జీవకారుణ్యము ముఖ్యము అనుటను గుఱించియు ఉపన్యాసములు చేయించవలయును.

2. ఒక్కొక్క బాలుని మనసునను అహింస యందు ఆసక్తిని తొలగించి జీవకారుణ్యబుద్ధిని పుట్టించవలయును. ఈ విషయము బోధించుటకు ప్రతి పాఠశాలయందును ఒక్కొక్క సంఘము ఏర్పడవలయును. అందుచేరిన ఒక్కొక్క బాలుడును 'తాను జీవహింసచేయన'నియు, 'జీవకారుణ్యముకలిగియుందున'నియు ప్రతిజ్ఞచేయవలెను.

పై సంఘమునకు ఆయా పాఠశాలలలోని యుపాధ్యాయులే కార్యదర్శులుగా నుండవలెను. అప్పుడు బాలురకును ఆ సంఘమున అభిమానము అధికమగును. ఇది సరిగా నడచుచున్నదా లేదా అనుటను ప్రధానోపాధ్యాయులును అప్పుడప్పుడును విచారించుచుండవలెను. అప్పుడు బాలురకుకూడ 'జీవహింస చేయతగనిది. జీవకారుణ్యము ముఖ్యమయినది' అని చక్కగా తెలియగలదు. ఉపాధ్యాయులే కార్యదర్శిత్వము సంగీకరించుటచే ఆ సంఘము మిక్కిలి వృద్ధికిరాగలదు. ఈ విషయమున సంశయించ పనియేలేదు.

జీవకారుణ్య విషయమై బోధించుటకుగా ఏర్పడిన వారమునందు ఒక్కొక్క బాలుడును జీవకారుణ్యవంతుడై యుండునట్లు ప్రతిజ్ఞచేయవలెను. దీని జ్ఞాపకచిహ్నముగా ఒక్కొకనికిని ఒక్కొక్క కార్డును ఇయ్యవలయును. "అందు అన్ని ప్రాణులయెడల నేను దయగలిగియుండెదను. ఎవ్వరైనను ఏ ప్రాణినైనను హింసించుచుండినయెడల నేను అడ్డము వెళ్లి ఆపి ఆ ప్రాణిని కాపాడెదను" అని అచ్చువేసియుండును. ద్రవ్యమును ఇయ్యక ఏదియును తీసికొనుట న్యాయముకాదు కావునను, అట్లు తీసికొనినను అదియంత ఫలకారికాదుగనుకను ఒక్కొకడును ఒక్కొక్క కార్డునకు ఒక కాసు వంతున డబ్బునిచ్చి ఆ కార్డును కొనవలెను. స్కూలుబాలురు వారి ప్రతిజ్ఞకు సంబంధించిన కార్యములను వారి డైరీలో వ్రాసియుంచుకొనునట్లు ఈ బాలురును తాముచేయు జీవకారుణ్యమునకు సంబంధించిన కార్యములనెల్ల డైరీయందు వ్రాసియుంచుకొనవలయును.

ఇందుకు నిదర్శనముగా ఒక విషయమును చెప్పెదను. ఏ బాలుడైనను జీరంగిపురుగు మెడను దారముతగిలించి త్రిప్పుచుండునను కొనుడు. అప్పుడు ఈ ప్రతిజ్ఞచేసిన బాలుడు పురుగునుత్రిప్పు బాలుని సమీపించి వానికి జీవహింసయందలి చెడుగును, జీవకారుణ్యమందలి మేలును బోధించి వానిని ఆ కార్యము నుండి మరల్పవలెను. అట్లు మరలించిన వివరము తన డైరీయందు వ్రాసియుంచవలయును. ఇట్లు ఈ బాలురు తాము చేయునట్టి కార్యములను సరిగా డైరీలో వ్రాయుచున్నారా లేదా అనుటను కార్యదర్శి కనిపెట్టుచుండవలెను. ఈ కార్యము [illegible] చే ఎస్. ప.

19796

సి. ఏ. వారు తాము వ్యాసరచనలకుగానిచ్చు పోటీ బహుమతులగుఱించి వ్యాసముల వ్రాయింతురు.

3. పై విషయముల నడిపించుటకుగా తిరిచినాపల్లి, మధుర, రాజమహేంద్రవరము, కాకినాడ, విశాఖపట్టణము మొదలగు ప్రదేశములలోనుండు స్కూళ్లలోని యధికారులు తమ తమ స్థలములలో ఒక్కొక్క కమిటీని ఏర్పఱచవలయునని వారిని కోరనలెను.

పై విషయముల నడపుటకుగా స్కూళ్ల ప్రధానోపాధ్యాయులును తక్కిన గొప్పవారును కలిసి యాలోచించి ఈ సంవత్సరము మొదలు నడిపించునట్లు తీర్మానములు చేసినందున మిక్కిలి సంతోషించుచున్నాము.

ఈ తీర్మానముకాగానే ఒక కమిటీ నియమించబడెను. దానిలోని సభ్యులు జీవకారుణ్యమును గుఱించి బోధించుటకుగా ఏర్పడిన వారమునందు దానిని బోధించు ఉపాధ్యాయులకు ఉపయోగములగు పాఠముల విషయమై చర్చించుటకుగా సెప్టెంబరు నెల 20-వ తేదిన మఱల సమావేశము జరుపునట్లు తీర్మానించుకొనిరి. వారు తామేర్పఱచు విధానమును అచ్చొత్తించి వానిని ఈ రాజధానిలోని యన్ని స్కూళ్లకును పంపెదరని తెలిసి మేమెంతయు సంతోషించుచున్నాము. ఈ చెన్నరాజధానిలోని యన్ని స్కూళ్ల యధికారులును ఈ సద్విషయమునందు శ్రద్ధతీసికొని దీని యభివృద్ధికి తగు ప్రయత్నములు చేయుదురని నమ్ముచున్నాము. ఈ కమిటీవారు ప్రయత్నించిన కార్యము ఏ విఘ్నములును లేక చక్కగా నెఱవేర్పవలయునని భగవంతుని అనేకవిధముల ప్రార్థించుచున్నాము. ఏలాగైనను అహింసయే ప్రధాన లకు తెలియవలయుననుటయే ముఖ్య కర్తవ్యమని మేము తలచుచున్నాము.

ఆ. దంతియడుగులోనఁ దక్కినజంతు చ
యంబునడుగులెల్ల నడగియుండు
నట్ల ధర్మకోటులన్నియులోనగు
నిద్ధగుణ యహింస కింతనిజము.

## II

### ఒక పారసీక దేశపు కథ.

ఒక కాలికే మోక్షము.

**జోరో ఆస్టరు** అనునతడు పారసీకదేశముననుండు ఒక మహాత్ముడు. ఇతడు ఆ దేశమున ఒక మతమును స్థాపించెను. ఆ మతము అతని పేరుతో ప్రఖ్యాతమైయున్నది. ఆ మహాపురుషుడు సత్యసంధుడు. మిక్కిలి దైవభక్తి కలవాడు. ధర్మాత్ముడు. ఇతడు "మంచిచేసినవారికి మేలును, చెడుగుచేసినవారికి కీడును కలుగవలయును కదా! అట్లీ లోకమున జరుగుచున్నదా! అట్లు లేనియెడల లోకాంతరముననైన జరుగవలయును కదా!" అని ఆలోచించుచుండెను.

ఇట్లుండగా ఒకదినము ఈతడు నిద్రించుచుండగా స్వప్నమున దేవదూత కనుపించి "నీవు మహాత్ముడవు కావున నీకు స్వర్గనరకములు చూపించ తలచివచ్చియుంటిని" అని అతని చేతినిపట్టి లాగికొని వెళ్లెను. అప్పుడు పుణ్యము చేసినవారు స్వర్గమున సుఖించుటయు, పాపముచేసినవారు నరకమున కష్టపడుచుండుటయును జోరో ఆస్టరు చూచెను. మఱియును స్వర్గమున ఒకడు ఒంటికాలితో నుండెను. అట్లే నరకమునను ఒకడు ఒంటికాలితో నుండెను. ఇట్లు వీరుండుటను చూచి సంశయించి ఆ దేవ



"అయ్యా! స్వర్గమునను ఒంటికాలితో నొకడుండెను. అట్లే నరకమునను ఇతడు ఒంటికాలితో నున్నాడే! ఇందులకు కారణమేమి?" అననంత దేవదూత యిట్లనెను.

"అయ్యా! ఈ యొంటికాలివాడు పూర్వము భూలోకమున నొక మహారాజు. ఇతని జీవితకాలములో నెప్పుడును దుష్కార్యములను ఆచరించుట, పరులను పీడించుట, ఇట్టి చెడ్డపనులే చేయుచుండెను కాని యెప్పుడును సత్కార్యము నాచరించలేదు. అట్లుండియును ఒక్కనాడు ఇతడొక బాటను పోవుచుండెను. అట్టి సమయమున ఒక ఒంటె ఒక చెట్టునకు కట్టబడియుండెను. దానికి కొంతదూరమున ఒక తొట్టిలో ఆహారము పెట్టియుండెను. కాని అది దానికి అందకుండెను. ఒంటెయును తనచేనైనంతవఱకును ప్రయత్నించియు అందుకొనజాలక ఆకలిచే మిక్కిలి బాధపడుచుండెను. ఈ రాజు ఆ ఒంటెపై కనికరముకలవాడై ఆ తొట్టిని తన కాలితో ఒక తన్ను తన్ని దాని ముందరపడునట్లు చేసెను. ఆ యుష్ట్రమును, ఆ యాహారమును గ్రహించి మిక్కిలి తృప్తిపొందెను. అట్లు ఆ జంతువునకు తృప్తికలిగించిన పుణ్యమహిమచే ఆ కాలునకు స్వర్గముకలిగెను. అదియే నీవు స్వర్గమున చూచినకాలు. ఇచ్చట ఒంటికాలితో కష్టమనుభవించువాడు ఆ రాజే. ఇతడు తానుచేసిన పాపఫలముయొక్క మహిమచే నిచ్చటనుండి అనేక కష్టములను అనుభవించుచున్నాడు" అని యా దేవదూత మాయమయ్యెను. ఇతడును స్వప్నమునుండి మేలుకొని తనకు మునుపుండిన సంశయము నివారణమైనందున సంతోషించెను. ఏది యెట్లుండినను జంతువులను కాపాడినందున కలిగిన సుకృతము గొప్పదనుట మనకీ కథవలన తెలియుచున్నది.

## III

### కుక్కయొక్క బుద్ధిసూక్ష్మము.

ఒక గ్రామమున ఒక గృహస్థుండెను. అతడు దూరముననుండు నొక పట్టణమునకు పోవలసియుండి భార్యతోడ బయలుదేఱెను. అప్పుడు వీరితోడ వీరి పెంపుడుకుక్కయు బయలుదేఱిపోయెను. మార్గమధ్యమున ఆ కుక్క దారితప్పి ఇంకొకమార్గమున బడెను. ఈ గృహస్థుడును ఆ కుక్కను చాలదూరము వెదకియు కుక్క కనుపించకపోగా చాల చింతించుచు ఆ పట్టణమునకు వెళ్లి రెండు రోజులలోపలనే తన పనులు పూర్తిచేసికొని మఱల భార్యతోడ తన యూరికివచ్చెను కాని కుక్క కనుపించలేదను వ్యసనముమాత్రము అతనికి మానదయ్యెను.

దారితప్పిన కుక్కయు అచ్చటచ్చట తిరుగుచు తన యజమానునిజాడ కనుగొనజాలక చింతించుచు తుదకొక బాటనుపడెను. ఆ మార్గము తన యజమానుని యూరికిపోవునది. కావున ఆ మార్గముననే ఊరికివచ్చిచేరెను. ఆ గృహస్థుడును దానిని చూచినంతనే అపరిమిత సంతోషము పొందెను.

## IV

### కుక్కయొక్క ప్రీతి.

ఒక యూరిలో ఒక కాపువాడు ఒక కుక్కను పెంచుచుండెను. అతని యింటిసమీపమున నున్న తోటలోనికి ఒక పిల్లికూనవచ్చెను. ఈ కుక్కయు దానిపై మిక్కిలి ప్రీతిగలిగి దానితో వినోదముగా కాలముగడుపుచుండెను.

ఇట్లుండ ఒకనాడా కాపువాడు తన పనివానితో ఆ పిల్లికూనను సమీపముననుండు కొలనిలో విడిచిరమ్మనెను. యజమానుని యాజ్ఞప్రకారము వాడాకూనను కొలనిలో

విశిచివచ్చెను. కుక్కయు వెంటనే అచ్చటికి వెళ్లి ఆ పిల్లికూనను పట్టుకొనివచ్చి వానిముందు విడచెను. సేవకుడు మరల దానిని కొలనిలో విశిచివచ్చెను. అప్పుడును ఆ కుక్క ఈదుచు పోయి ఆ నీటిమధ్యనుండి ఆ కూనను రక్షించి ఇల్లు చేర్చెను. మూడవతడవయు ఆ పనివాడు గుంటనుమ విడిచిరాగానే కుక్క ముందు వలెనే ఆ కూనను కాపాడి తెచ్చి తన యజమానునిముందుగా ఉనిచెను.

ఇది చూచిన కాపువాడును 'హీనజంతువగు కుక్కకుగల జీవకారుణ్యము సైతము లేక ఆ పిల్లిని చంపనెంచినందులకు లజ్జించి తాను దానినికూడ కాపాడజొచ్చెను. నాటి నుండియు ఆ కుక్క, పిల్లియును ముందువలెనే వినోదముగానే కాలమును గడుపుచుండినవి.

## V

### రాక్కా అనువాని చరిత్రము.

పండరిపురమున పరమభాగవత శిఖామణి యగు నొక కుమ్మరియుండెను. అతని పేరు రాక్కా. అతని భార్యపేరు పాక్కా. వీరిరువురకును బంక అను నొక కుమార్తెయుండెను. వీరు చట్లు, కుండలు అమ్ముకొని జీవించుచుండెడివారు.

వీరొకనాడు మంటికుండలను తయారుచేసి దొంతులుగా పేర్చియుండిరి. ఆ పచ్చికుండల నడుమ ఒక పిల్లి మూడు కూనల నుంచియుండెను. రాక్కాకు అది తెలియనందున ఆ కుండలనెల్ల ఆవమున వేసి నిప్పు రగుల పెట్టెను. ఆ తరుణమున ఆహారమునకై బయట వెడలియుండిన పిల్లి అచ్చటికివచ్చి తన కూనలను కానక అవియును ఆవమున తగులబడుచున్నవని యెంచి వ్యసనముచే అఱచుచు ఆ యావము చుట్టును తిరుగుచుండెను.

ఇదికనిన రాక్కా పిల్లికూనలు ఆవమున చిక్కుకొనియెనని తెలిసి చేతులతో నెత్తిన మోదికొనుచు భార్యనుచూచి యిట్లనెను. "అయ్యో! నేనెంత పొరపాటుచేసితిని! ఈ తిరుగుచున్న పిల్లియొక్క కూనలను ఆవమున పడవేచితినే!" అని చెప్పి "ఓ జగద్రక్షకా! పరాత్పరా! మొసలిచే చిక్కిన గజేంద్రమును రక్షించినట్లును, హిరణ్యకశిపునిచే చిక్కిన ప్రహ్లాదుని కాపాడినట్లును ఈ యగ్నిలో చిక్కిన కూనలను రక్షించుభారము నీది. ఇకమీద ఎన్నటికిని జంతుహింసాకరమైన ఇట్టియకార్యమును ఆచరించను" అని మొఱపెట్టెను. అతని భార్యయును అదేలాగున మొఱపెట్టెను. వీరిరువురును ఈ వ్యసనమున శరీరము తెలియక భూమిపైపడి పొర్లిపొర్లి యేడ్చుచుండిరి.

ఇట్లు రెండు దినములు గడచెను. పిల్లియును ఈ రెండు దినములును నిద్రాహారాదుల విడచి అట్లే ఆ యావముచుట్టును తిరుగుచు అఱచుచునుండెను. మూడవనాడు ఆవము చల్లారగానే అచ్చటినుండి యా కుమ్మరి కుండలనెత్త మొదలిడెను. అప్పుడు తల్లిగొంతువినిన యా కూనలు అఱచుచు తల్లియొద్దకు చేరినవి. కుండలన్నియు కాలినవికాని ఆ కూనలుండు కుండ మాత్రము కాలక యట్లేయుండుట చూచి యెంతయును సంతోషించెను. పిల్లియు తన బిడ్డలనుచూచి యానందించెను.

చూచితిరా! ఈతని జీవకారుణ్యము! కావున మనమును ఏ జంతువునకును ఎట్టి హింసయును కలుగనీయక కారుణ్యము గలిగి యుండుటయే ముఖ్య కర్తవ్యము.

## VI

### నామదేవుని చరిత్రము.

నామదేవుడు భాగవతోత్తముడు. ఇతడు సర్వ చింతలనుమాని భగవంతునే నమ్మిన



వాడు. ఇతని పరీక్షింపనెంచి భగవంతుడు ఒక దినమున కుక్కయాకారమునుపూని ఆ యూర నున్న ఒకానొక భాగవతునింటను ప్రవేశించుచుండెను.

కొందఱు ఇంటిలోనికి రానీయక తఱుముచుండిరి. ఇంక కొందఱి యింటిలో వారికి తెలియకయే ప్రవేశించి వారి వంటయింటగల ప్రతి వంటకమును అశుచిగావింప వారు దీని పట్టి కొట్ట నెంచుచుండిరి. ఇదియును వారిని కఱచి తప్పించుకొనిపోవుచుండెను.

అట్టి సమయమున నామదేవుడదిచూచి యా కుక్కపై కనికరముకలవాడై తన చేత నున్న యొక రొట్టెను దానికందిచ్చెను. కుక్కయు దానిని గ్రహించిపోవుచుండగా ఈతనికి ఈ ప్రపంచమంతయును భగవన్మయముగా తోచెను.

అంత నా వచ్చినది నారాయణుడేకాని కుక్కకాదని యెంచి ఇంటిలోనికి వేగముగా పరుగెత్తిపోయి ఒక పాత్రములో నేతినిపోసికొని ఆ కుక్కయొద్దకు వచ్చి ఇట్లని ప్రార్థించెను. "ఓ సర్వేశా! ఈ రొట్టె చాల కఠినమైనది. ఇది నీ పండ్లకు నొప్పినిచ్చును. ఇటు తెమ్ము. ఈ నేతిలో నానవేసి మృదువగునట్లుచేసి నీకిత్తును. అంతనిది తినుట కనుకూలమగును" అని యా కుక్కను వెంబడించిపోయెను.

శునకమును వానియొద్ద చనువుకలదానివలె సమీపమునకు వచ్చెను. నామదేవుడును దాని నోటినుండి తిన్నగా ఆ రొట్టెను వెలికిదీసి ముక్కలు ముక్కలుగాచేసి ఆ నేతిలో నానబెట్టెను. ఆ కుక్కను తన యొడిలో ఎక్కించుకొని దానికి ఆ ముక్కలను పెట్టెను. అది ఒక ముక్కయైనను మిగుల్చక అన్నియు తినెను. అట్లు తిని ఆతని శరీరమును నాకెను.

ఇది చూచుచుండిన భాగవతులనేకులు "నామదేవునికి పిచ్చిపట్టెను. కావుననే ఇట్టి అకార్యము చేయుచున్నాడు. కుక్కకు రొట్టె ఇయ్యడమే తప్పగుచుండ దానిని ఒడిలో కూర్చుండపెట్టుకొని ముక్కల నిట్లందిచ్చుట మిక్కిలి పాపకార్యము" అనిరి. ఇంక కొందఱు ఈతడు "భాగవతశిఖామణియగుటచే ప్రపంచమంతయును భగవన్మయముగానే తోచుచున్నది" అనిరి.

ఏది యెట్లున్నను జీవకారుణ్యము ఈతని యెడల నెంతగా కుదిరియున్నదో చూడుడు. మనమును ఇట్లే మనకన్న తగ్గిన జంతువులపై కనికరముకలిగి ప్రవర్తించవలయుననుట మనకు ఈ కథవలన విశదమగుచున్నది కదా!

197960

PRINTED BY GEORGE KENNETH AT THE DIOCESAN PRESS, MADRAS. POST BOX 455.—A. 6735.